మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ఏసీబీ వలలో కోడేర్ డిప్యూటీ తహసీల్దార్...

**విరాసత్ కోసం రూ.10వేలు డిమాండ్...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి 10 వేలు లంచం తీసుకున్న డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తంను పట్టుకున్నారు. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ తెలిపిన వివరాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం రాజాపూర్‌కు చెందిన చికిరాల నాగేంద్రం చిన్నాన్నకు చెందిన వారసత్వ భూమి విరాసత్ చేసేందుకు గత 6 నెలలుగా కార్యాలయం చుట్టు తిరిగిన ఫలితం లేకపోవడంతో విరాసత్ చేసేందుకు రూ.10వేలు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు సమాచారమివ్వడంతో సోమవారం రూ.10వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నామన్నారు. విచారణ పూర్తైన వెంటనే నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని, ప్రభుత్వాధికారులు లంచం అడిగితే టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ధరణిలోని లోపాలతో కొందరు అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితుడు నాగేంద్రం తెలిపారు.


డీటీ వద్ద స్వాధీనం చేసుకున్న డబ్బులు

## ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులు జాప్యం లేకుండా పరిష్కరించాలి..

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదా రుల ఫిర్యాదులను స్వీక రించి వారి సమస్యలను ఆమె అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ పెన్షన్ లకు సంబందించిన దరఖాస్తులు 6 ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు 10 మొత్తం 16 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. దరఖాసు దారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అధి. కారులకు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశనసంగ్వాన్, వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహార్ధశ..

**- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభోత్సవాలు...**

**- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ, జనవరి 29, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహార్ధశ చేకూరుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిలు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కుందారంతాండ, సిలోనిబావి తాండ, లాలుతండా, అల్లంతోటబావి తండా, నారాయణపూర్ తాండల్లో బీటీ రోడ్లకు భూమి పూజ, హిందు వైకుంఠ దామ ప్రారంభోత్స వాన్ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 500 జనాభా ఉన్న తాండాలను గుర్తించి ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడమైనది. రాష్ట్రంలో 4వేల కొత్త గ్రామ పంచాయతీలు, నియోజకవర్గంలో 54 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయని, పంచాయతీల్లో ప్రజలకు సరైన వసతులను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికమైన నిధులు కేటాయించి నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయతీలతో పాటు ప్రజల సౌకర్యార్థం బీటీ రోడ్లను మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ ఫలాలు, పథకాలు గడప గడపకు అందుతున్నాయన్నారు. 76 ఏళ్ల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ చేసి చూపించారని, త్వరలోనే గిరిజనులకు గిరిజన బంధు అందిస్తామన్నారు. భూమి కాస్తులో గిరిజనులకు పోడు భూముల పట్టాలను సీఎం కేసీఆర్ త్వరలో అందించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్‌నాయక్, డిప్యూటీ ఈఈ వెంకటేశ్వర్ సింగ్, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీఓ సునిత, నాయకులు భాస్కర్‌రావు, సంజీవ్‌కుమార్‌యాదవ్, జంగయ్యయాదవ్, కవిత సరేందర్, వెంకటమ్మ, అంజినాయక్, ఇస్లావత్ కుమార్, రామకృష్ణ, కాలే లక్ష్మమ్మ వెంకటేష్, చిట్టి కాదూరాం, అలీ, యాదగిరి, మంగ్యటక్యనాయక్, శ్రీనునాయక్, భీమయ్యగౌడ్, చెర్క రాజశేఖర్, యాదగిరి, నర్సింహ్మ ముదిరాజ్, సుధీర్‌నాయక్ తదితరులు ఉన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

## చందుబట్ల గ్రామంలో గుడ్ మార్నింగ్ నాగర్‌కర్నూల్ కార్యక్రమంలో...

**- నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం**

**- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** గుడ్ మార్నింగ్ నాగర్‌కర్నూల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగర్‌కర్నూల్ మండలంలోని చందుబట్ల గ్రామంలో ఇంటింటికి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో అన్ని కాలనీల్లో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని తెలుసుకునేందుకు గుడ్ మార్నింగ్ నాగర్‌కర్నూల్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గడప గడప తిరుగుతున్నప్పుడు ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు. గ్రామంలో అర్హులందరికి ఆసరా ఫించన్లు మంజూరు చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. గ్రామంలో ప్రతి రోజు ఉదయం పర్యటించాలని, డోజర్ పెట్టి కంప చెట్లను తొలగించాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## మహాత్మ గాంధీకి మంత్రి నిరంజన్ రెడ్డి ఘన నివాళి..

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి గాంధీచౌక్ లోని మహాత్ముని విగ్రహానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ బి.లక్ష్మయ్య, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, మార్కెటన కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.


మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి


పార్టీ నాయకులతో కలిసి గాంధీ విగ్రహం దగ్గర నివాళి అర్పిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్

**గద్వాల టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. జర్నలిస్టులు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్, ఇబ్రహీం, మహబూబ్, పురెందర్, ఇలియాస్, ప్రసాద్‌లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్

## తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు గర్వపడేలా..

# ప్రతి చేతికి పని.. ప్రతి చేనుకు నీరు..!

**తెలంగాణ రాష్ట్రంలో జలవనరులకు తొలిప్రాధాన్యం...**

**నీటిబొట్టు కోసం చెమటను చిందించిన జీవితవైచిత్రి ఇక్కడ ప్రజలది..**

**ఈవానాకాలంలో వనపర్తి నియోజకవర్గంలో 98వేల ఎకరాల్లో వరి సాగు..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** తెలంగాణ భౌగోళిక సానుకూలతలను అనుకూలంగా మలుచుకొని ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా చిట్యాల గ్రామంలో చెక్ డ్యాంలు, రైతు వేదిక, మున్నూరుకాపు, సగర, ఎస్సీ, శాలివాహన, యాదవ, రజక, వాల్మీకి, మత్స్యకార, మహిళా సమాఖ్య భవనాలు, పల్లె ప్రకృతి వనాన్ని ప్రారంభించి డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఆరోగ్య ఉపకేంద్ర నిర్మానానికి శంకుస్థాపన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జలవనరులకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దీర్ఘ ప్రణాళికతో భారీ ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు, కుంటల పునరుద్దరణ పారుతున్న వాగు, వంకలపై చెక్ డ్యాంల నిర్మాణం చేస్తున్నారని తెలంగాణ భౌగోళిక సానుకూలతలను అనుకూలంగా మలుచుకోని ప్రతి నీటి బొట్టును ఒడిసపట్టేందుకు కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. వెయ్యేళ్ల క్రితం కాకతీయ రాజులు కట్టిన గొలుసుకట్టు చెరువులు తెలంగాణకు ఆదెరువుగా నిలిచాయన్నారు. నదీ జలాలలను సద్వినియోగం చేసుకునే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరం, సీతారామ సాగర్, పాలమూరు-రంగారెడ్డి డిండి ఎత్తిపోతల పథకాలు నిర్మించడం జరుగుతుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 15 చెక్ డ్యామ్ లు నిర్మించడం జరిగిందని అవి ఒక్కో చెక్ డ్యాం ఒక చెరువుకు సమానంగా ఉందని తెలిపారు. సగటున ఒక చెక్ డ్యాం వెయ్యి నుండి 1500 ఎకరాలకు సాగు నీరు అందిస్తుందని ఈ వానాకాలంలో ఒక్క వనపర్తి నియోజకవర్గంలో 98వేల ఎకరాల్లో వరి సాగయ్యిందని ఆయన తెలిపారు. తెలంగాణ నుండి నీటి కరువును శాశ్వతంగా దూరం చేసిన మహనీయుడు కేసీఆర్ ఇది అనితర సాధ్యమైన కృషి అని అన్నారు. నీటి బొట్టుకోసం చెమటను చిందించిన జీవితవైచిత్రి ఇక్కడి ప్రజలదని, దాహం అనేది ఎంత కఠినమైందో అనుభవించిన వాళ్లు ఇక్కడి ప్రజలు అని ఆయన అన్నారు. ఇక్కడి రైతుల వలసలు కథలు, కథలుగా దశాబ్దాల పాటు రచనలు, పాటలకు వస్తువులు అయ్యాయని అంతిమంగా ఈ వ్యధలు తీరి ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక దృక్పథంతోనే అని అన్నారు. నేడు జరుగుతున్న సాగునీటిపారుదల అభివృద్ధి భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందని తెలంగాణ ప్రజలు గర్వపడే విధంగా తెలంగాణలో ప్రతి చేతికి పని ప్రతి చేనుకు నీరు, ప్రతి మనిషికి ఉపాధి దొరికే పరిస్థితులు వచ్చాయన్నారు. వనపర్తి నియోజకవర్గంలో చెక్ డ్యాం ల నిర్మానానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులకు, మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.


చెక్ డ్యామ్ ను ప్రారంభిస్తున్న మంత్రి


మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి


రజక కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి


ఆరోగ్య ఉపకేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి


వృద్ధులతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం..

**- దేవరకద్ర మండలంలో జిపి భవనాలు, సిసి రోడ్లమరమ్మతులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**

**దేవరకద్ర, జనవరి 21 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి ప్రభుత్వ అహర్నిషలు పాటుపడుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధానధ్వేయమన్నారు. దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి, బల్సుపల్లి, అడవి అజిలాపూర్ గ్రామాలలో రూ.20లక్షల చొప్పున నిధులతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భూమిపూజలు చేశారు. అలాగే చౌదర్‌పల్లిలో సిసి రోడ్ల నిర్మాణానికి కూడ భూమి పూజ చేశారు. అలాగే కుర్వ యాదవ కమ్యూనిటి భవనానికి శంకుస్థాపన చేశారు. బల్సుపల్లిలో సిసిరోడ్లతో పాటు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. అడవి అజిలాపూర్‌లో సిసిరోడ్లతో పాటు చెక్‌డ్యాం పనులను ఎమ్మెల్యే ఆల భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. సాగు, తాగు నీటికి అధిక ప్రధాన్యత ఇవ్వడంతో పాటు రైతాంగానికి వ్యవసాయసేధ్యానికి కావలసిన పెట్టుబడికిగాను రైతుబందును ఇచ్చినఘనత ప్రభాత్వానికే ద క్కిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. అన్నివర్గాల అభ్యుతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని ప్రజాసంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు.

**అంగన్‌వాడీ హెల్పర్లకు నియామకపత్రాలు అందజేత..**

దేవరకద్ర మండలం బల్సుపల్లిలో సోమవారం ఉమ్మడి దేవరకద్ర మండలంలోని అన్ని మండలాలకు సంబందించి 2 అంగన్‌వాడీ టీచర్లకు, 18 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు ఎమ్మెల్యే ఆల నియామకపత్రాలు అందజేశారు. అలాగే వివిధ మండలాలకు చెందిన దాదాపు 46 మందికి షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన దాదాపు 40 మంది బీఆర్ఎస్ - మిగతా2లో..


పంచాయతీ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆల


పంచాయతీ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆల


జిపి భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆల

## స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరిస్తూ వారి ఆశయాలను మనం పాటించాలి..

**కుష్టు వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలి: జిల్లా కలెక్టర్**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రాణాలు అర్పించిన మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ రుండు నిమిషాలు మౌనం పాటించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతే స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన గాందీ, అమరవీరులను స్మరిస్తూ వారి ఆశయాలను మనం తప్పక పాటించాలని ఆమె సూచించారు. ఎందరో మహానుభావుల త్యాగఫలం చేత మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆమె గుర్తు చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు సిబ్బందిచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టువ్యాధి గ్రస్తులకు చేయూత అందించాలని, వారిపై వివక్ష చూపరాదని ఆమె అన్నారు. కుష్టు వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలని వారిని గుర్తించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలని ఆమె సూచించారు. కుష్టు వ్యాధి ఉన్న వారికి శరీరంపై మచ్చలు ఉండి అవి మొదుందబారి ఉన్నట్లయితే వాటిని కుష్టు వ్యాధి లక్షణాలుగా గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించాలని ఆమె తెలిపారు. కుష్టు వ్యాధికి చికిత్స ఉందని వారిపై వివక్ష చపరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఆశీశన సంగ్వాన్, వేణుగోపాల్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కుష్టువ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

## పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలి...

**- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన పోడు భూమి రైతులకు పోడు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా కలెక్టర్లను సూచించారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి ఏ.ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా నిబంధనల అనుసారం అటవీని కాపాడుకోవాల్సి న అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ సభలు నిర్వహించి జిల్లా స్థాయి కమిటీకి పంపిన ప్రతిపాదనలను కలెక్టర్లు మరోమారు నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి అర్హులైన వారికి పట్టా పాసు పుస్తకాలు ఇచ్చే విధంగా ఫిబ్రవరి 7వ తేదీ లోపు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎక్కువ మందికి లాభం చేకూర్చే విధంగా చూడాలని, మళ్లీ పోడుకు అవకాశం లేకుండా అటవీ ప్రాంతాన్ని కాపాడే విధంగా చూడాలన్నారు. దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న అర్హులకు పోడు పట్టాలు ఇచ్చి మళ్లీ అటవీ జోలికి వెళ్లకుండా రాబోవు రోజుల్లో అటవీకి ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లను కోరారు. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన నిబంధనల మేరకు పోడు భూములకు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ కంటి వెలుగు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, బదిలీలు, ఫామ్ అయిల్ తోటల సాగుపై కలెక్టర్లతో సమీక్షా నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌తో మనుచౌదరి మాట్లాడుతూ పోడు భూముల విషయంలో ఇప్పటికే ఎఫ్.ఆర్.సీ గ్రామ సభలు నిర్వహించుకొని జిల్లా కమిటీ పరిశీలనలో ఉన్నాయని, ఫిబ్రవరి 7వ తేదీలోగా అర్హులైన వారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగులో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 50 బృందాల ద్వారా నేటి వరకు 48,763 మందికి కంటి పరీక్షలు పూర్తి చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఎఫ్ఓ రోహిత్‌రెడ్డి, గోపిడి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకరలాల్, డీఈఓ గోవిందరాజులు, ఉద్యానవన అధికారి చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లాల అధికారులు తదితరులు ఉన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**కంటివెలుగు, ఉపాధ్యాయ బదిలీలపై మంత్రుల సమీక్ష**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో పోడు భూముల పట్టాల పంపిణీకి సిద్ధంగా ఉన్నామని, కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించిన కార్యక్రమాన్ని కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. సోమవారం రాష్ట్రమహిళా శిశుసంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారిలు ముందుగా పోడు భూములపై అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంటి వెలుగు, పాధ్యాయ బదిలీలు, పామాయిల్ తోటల పెంపకం, ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ కార్యాలయాల - మిగతా2లో..


వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మనుచౌదరి, ఆయా శాఖల అధికారులు


విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

## ఉన్నత తరగతులను బోధించలేమని తీర్మాణం

**జడ్చర్ల, మిడ్జిల్ మండలాల భాషా పండితుల ఆందోళన**



**జడ్చర్ల, జనవరి 30 ప్రభాతవార్త :** తెలంగాణా ప్రభుత్వం ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాగంగా భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించకుండా ప్రభుత్వం తీవ్ర అన్యాయానికి గురి చేస్తుందని నిరసిస్తూ జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన భాషాపండితులు జడ్చర్ల మండలంలోని కొడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌లో సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రపంచ తెలుగు మహాసభల్లో పండితులందరిని అప్‌గ్రేడ్ చేస్తానని ఇచ్చిన హామీ పక్కనపెట్టి ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు చేయడం శోచనీయమన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జొన్నలగడ్డ శౌరీలకు ఉన్నత తరగతులను బోధించమని తీర్మాణ పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శశిధర్, ఎస్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహెర్, రూప్, జిల్లా అధ్య క్షులు శ్రీనివాసులు, గోబ్రియానాయక్, అనురాధ, సత్యనారాయణసింగ్, హనుమాన్‌సింగ్, బసవ య్య, హరిశంకర్, అబ్దుల్లా, శివకుమార్, మంజుల, రాబియా, శ్రీదేవి, వాణి, విజయ, శశికళ, అనసూయ, అహ్మద్, షరీఫ్, శరణప్ప, శ్రీనివాస్‌శెట్టి, శివారెడ్డి, అమరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మినీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి...



**వనపర్తి టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిట్యాల గ్రామంలో సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మినీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు ఏరియాస్ తో సహా చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అన్నారు. ఐసిడీఎస్ కు బడ్జెట్ పెంచాలని టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు బి.కవిత, ప్రాజెక్టు అధ్యక్షులు జి.జ్యోతి, ప్రాజెక్టు నాయకులు విజయలక్ష్మి, భాగ్యమ్మ.సుమిత్ర, తదితరులు పాల్గొని వినతిపత్రాన్ని అందజేశారు.

## 5వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం..



**కల్వకుర్తి,జనవరి 30 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణ పరిధిలోని 5వ వార్డులో తిమ్మరాశిపల్లిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కౌన్సిలర్ రవీందర్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడ్మ సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 4 రోజులు కంటి పరీక్ష శిబిరం ఇక్కడే నిర్వహిస్తామని,ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంటుందని, అలాగే 4వ వార్డు రాంనగర్ తాండలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, కమీషనర్ ఆశ్రిత్‌కుమార్, వెంకట్రాములు, సింగిల్‌విండో డైరెక్టర్ రాము, పర్వత్‌రెడ్డి, సత్యంరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీరాములు, రాజు, శివ, మాధవాచారి, సిరియాల్, భాస్కర్, శ్రీను, కంటి వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంక్షేమ అభివృద్ధికి నిధులు కేటాయించాలి..



**అమరచింత,జనవరి 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 20లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని తక్షణమే బడ్జెట్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ.రాజు డిమాండ్ చేశారు. అమరచింత మండల కేంద్రంలో ఫిబ్రవరి 1న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి భవన నిర్మాణ కార్మికులకు సైకిల్ మోటార్లు ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు అమలు చేయడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు ఖాళీ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షలు ఇవ్వాలని మహిళల డెలివరీలకు రూ.1లక్ష, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమన్న, జిలాని, విజయ్, అనిల్, నరసింహ, సత్యన్న, భీమన్న, అయూబ్, ధన్‌పాల్, వెంకటేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటిని అభినందించిన మంత్రి కేటీఆర్...

**కల్వకుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కులను గౌరవ పురపాలక శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ సోమవారం ట్విట్టర్ ద్వారా కల్వకుర్తి మున్సిపాలిటిని అభినందించారు. కల్వకుర్తి పట్టణంలోని పార్కులు, చక్కటి వాకింగ్ ట్రాకులు, పిల్లలకు ప్లే గ్రౌండ్లు మరియు యువకులకు ఓపెన్ జిమ్స్‌లను ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చేశామని తెలిపారు. అలాగే సీనియర్ సిటిజన్స్‌కు వాకింగ్ ట్రక్కులను, యువకులు జిమ్స్‌ను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. పిల్లలు ఆటలు ఆడుతూ ఆహ్లాదకరంగా గడుపుతున్నారని, ఇంతటి చక్కటి అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధ్యమైందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ కల్వకుర్తి మున్సిపాలిటిని అభినందించినందుకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హర్షం వ్యక్తం చేశారు.

## బిటి రోడ్డు వేయాలని ఎమ్మెల్యే ఆలకు వినతి



**దేవరకద్ర,జనవరి 30 ప్రభాతవార్త:** తమ గ్రామాలకు బిటి రోడ్డు వేయాలని సోమవారం నార్లోనికుంట,బస్వాపూర్ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా మండలంలోని నార్లోనికుంట,బస్వాపూర్ గ్రామాలకు దాదాపు 2కిమిల మేర కోయిల్‌సాగర్ మేయిన్ రోడ్డునుండి తమ గ్రామాలకు బిటిరోడ్డు లేక ఆయాగ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దీంతో గ్రామ స్టేజి వద్ద ఆయా గ్రామాల ప్రజలు కలసి తమ సమస్యను తెలిపారు. ఈ కార్యమంలో సర్పంచులు రామాంజనేయులు,హనుమంతులతో పాటు ఆయా గ్రా మాల బీఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు వివేక్‌గౌడ్, నారాయణచారి,నాయకులు మధుసూధన్‌రెడ్డి,వెంకట య్య,సత్యనారాయణ,కురుమయ్య,రాజు,శ్రీను, అంజనేయులు,బాలయ్య,నరసింహ్మలు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలి...

మొదటి పేజీ తరువాయి భాగం...



సముదాయం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో పోడుభూములకు అర్హత ఉన్న వారిని గుర్తించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరిలో పోడు భూముల పట్టాలను పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ బదిలీలపై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఖాళీలు, సీనియారిటీ జాబితాల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, వీటిపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే పరిశీలించేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యాశాఖ ఎడి ఆధ్వర్యంలో ఒక కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంతో అనుసంధానం ఉండేలా ఒక కంట్రోల్ రూమ్‌లో 08542 241165 నంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డైట్ కళాశాలలో టీచర్ల బదిలీ ప్రక్రియకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆయిల్ తోటల పెంపకంపై మాట్లాడుతూ జిల్లాలో 1676 ఎకరాలలో పెంచడం జరుగుతుందని, ఫిబ్రవరి 15 నాటికి మరో 700ల మొక్కలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డిలు మాట్లాడుతూ పోడుల భూములపై సలహాలు, సూచనలు ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కంటి వెలుగుపై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిఎఫ్‌ఓ సత్యనారాయణ, డిటిడిఓ చత్రునాయక్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. కృష్ణ, కంటి వెలుగు పిఓ వినోద్‌రెడ్డి, డీఈఓ యాదయ్య, హార్టికల్చర్ ఏడి సాయిబాబా పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఆశయానికి ప్రజల సంపూర్ణ మద్ధతు...

**- జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారింది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 50 కంటి వైద్య బృందాలను ఏర్పాటు చేసి మున్సిపాలిటి, గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి శిబిరానికి వచ్చే వారికి కంటి పరీక్షలు నిర్వహించి దగ్గర చూపు అద్దాలు అయితే వెంటనే అందిస్తున్నారు. అదే దూరం చూపు సమస్య లేదా దగ్గర దూరం సమస్యలు ఉన్న వారి పూర్తి వివరాలు తీసుకొని వారికి సరిపడ కంటి అద్దాలకై ఆన్‌లైన్‌లో వివరాలు నిక్షిప్తం చేసి అద్దాల తయారీకి పంపిస్తున్నారు. అద్దాలు తయారు అయిన వెంటనే ఎవరి కంటి అద్దాలు వారికి ఇచ్చే విధంగా క్యూ ఆర్ కోడ్‌తో కూడిన నెంబరుతో 15 రోజుల్లో ఇంటికే వెళ్లి ఆశా వర్కర్ ద్వారా అందిస్తున్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని నాగనూల్‌లోని 5వ వార్డు రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించగా... అదే గ్రామానికి చెందిన ఓట్సు శివలీల, మంతటి కాశమ్మలు కంటి వెలుగుపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ... వారి మాటాల్లోనే...

**కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటా..**

**ఓట్సు శివలీల నాగనూల్**

నేను మా ఆయన కూలి పనిచేస్తాము. సంవత్సర కాలం నుంచి తనకు విపరీతమైన తలనొప్పి వస్తుందని, చేతిలో డబ్బులు లేక ఎక్కడ దవాఖానాలో చూపించుకోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి



కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించుకుంటున్న ఓట్సు శివలీల

కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేదలకు ఒక పెద్ద కొడుకు, ఒక తండ్రిగా కంటి వెలుగు క్యాంపులు నిర్వహించి కంటి అద్దాలు ఇస్తున్నాడని, ఆయన సల్లగా ఉండాలని దీవించారు.నాకు తల్లీదండ్రులు లేరని, భర్త తాగుడతాడని నా గురించి పట్టించుకోవడని, అందుకే నెత్తినొప్పిని భరిస్తూ పనిచేస్తున్నాను. నాకు ఎడమ కంటి మైనస్ ఒకటి, కుడి కంటికి మైనస్ 2.5 ఉన్నాయంట. అన్ని పరీక్షలు చేసి రాసుకున్నారు. కంటి మందు ఇచ్చినారు. కంటి అద్దాలు ఇంటికి తెచ్చిస్తాము అన్నారు. నాకు సాలా సంతోషంగా ఉందని, కంటి అద్దాలు వచ్చాన నా నెత్తినొప్పి పోతే కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటా...



**కంటి వెలుగు పేదలకు వరం...**

**మంతటి కాశమ్మ నాగనూల్**



నాకు దగ్గరి చూపు సరిగ్గా కనపడదని, సూదిలో దారం వేయలేను, దగ్గరి వస్తువులు సరిగ్గా కనబడక ఇబ్బందులు పడుతున్నాను. 65 సంవత్సరాల తనకు ఇంట్లో ఎవ్వరు పట్టించుకోరు. ఇక్కడ కంటి పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు రమ్మని ఆశా వర్కర్ చెబితే వచ్చాను. డాక్టర్లు పరీక్షలు చేసి అద్దాలు ఇచ్చారు. అద్దాలు పెట్టుకుంటే చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఊళ్లలో ఇలా కంటి వైద్య శిబిరాలు పెట్టి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం, ఇంతకు ముందు ఏ ప్రభుత్వం చేయలేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాకనే ఇలాంటి కార్యక్రమాలు అవుతున్నాయని, కంటి వెలుగు పేదలకు వరం లాంటిదన్నారు.

# గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం..

**-ఘనంగా మహాత్ముని వర్ధంతి వేడుకలు -ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ**



కంటి వెలుగు కార్యక్రమంలో
పరీక్షలు నిర్వహించుకుంటున్న ఓట్సు శివలీల

**కల్వకుర్తి, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని, జాతిపిత చూపిన మార్గంలో నడుద్దామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్ముడి విగ్రహానికి జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు పలువురు ఆర్యవైశ్య బంధు మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర సమరయోధులు అని, అహింస మార్గం ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలను చేసి ప్రజలను చైతన్యవంతులను చేసి శాంతియుతంగా తెల్లదొరలపై ఉద్యమాలను కొనసాగించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ముఖ్య పాత్ర పోషించారని ఆయన తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించేందుకు యువత ముందుకు రావాల ని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమి చెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరి గంప శ్రీనివాస్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, రాజకీయ కమిటీ చైర్మన్ వాస శేఖర్, అవోపా అధ్యక్షులు వీరబొమ్ము విజయభాస్కర్, వీరబొమ్ము సురేష్, శివ, రాఘవేందర్, దాచేపల్లి మనోహర్, ఉప్పు ఆంజనేయులు, బాదం రాఘవేందర్, గుబ్బ కిషన్, అప్పాయపల్లి శ్రీనివాస్, గందే రవి, తర్నికల్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తైక్వాండో పోటీలలో వనపర్తి జిల్లాకు 11 బంగారు పథకాలు...



రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో
పథకాలు సాధించిన వనపర్తి విద్యార్థులు

**వనపర్తి టౌన్,జనవరి 30 ప్రభాతవార్త:** ఈనెల 28, 29,30వ తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోరిగి సబ్ జూనియర్ కాడెట్ ఏజ్ గ్రూప్ తైక్వాండో పోటీలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అసోసియేషన్ నిర్వహించారు. ఈపోటీలకు వివిధ జిల్లాల నుండి 1100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ నుండి 87 మంది బాల బాలికలు పాల్గొని మన వనపర్తి జిల్లాకు 11బంగారు పథకాలు, 13వెండి పథకాలు, 17 కాంస్య పథకాలు సాధించి వనపర్తి జిల్లాకు పోటీలలో రాష్ట్రస్థాయి 3వ స్థానం పథకాలు సాధించారని వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ ప్రభాకర్ గౌడ్ తెలిపారు. బంగారు పథకాలు విద్యార్థులు ఝాన్సి రాణి, కార్తీక, అశ్విని, బుద్ధారం కావ్యశ్రీ,తన్మయశ్రీ,లోకేష్,శశాంక్,కిరణ్, నవనీత్,అద్విత్ నాయక్, సాయిక్రిష్ణలు సాధించారు.వెండిపథకాలు వినయ్,జ్ఞానేశ్వర్,మీనాక్షి, సహస్ర, నందు,ఆంజనేయులు,భాను,సాయి,ప్రణవ్,యశస్విని,రోహిత్,కార్తీకలు సాధించారు.కాంస్యపథకాలు పవన్, క్రాంతి, ఈశ్వర్, మల్లేష్, సంతోష్, నీతీష్, శ్రీహర్ష, హిమవర్ధన్, మోహన్ నాయక్, మిథిన్, రూపాశృత్, భవాని, శంకర్, అభినందన్, శశాంక్, సాత్విక్, హేమచరణ్, కార్తికేయన్ లు సాధించారు, రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో వనపర్తి జిల్లాకు 3వ స్థానం సాధించినందుకు వనపర్తి విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు, వనపర్తి జిల్లా తైక్వాండో అధ్యక్షుడు జి.స్వామి, ట్రెజరర్ కంద్రేని వెంకటేష్, అడ్వైజర్ డా.బుద్దారం మురహరి, యుగంధర్ గౌడ్, బీబీ రవి కుమార్, ఎ.మహేష్ యాదవ్, శివ కృష్ణ, యశ్వంత్, రేవంత్, సిద్దు, దీక్షిత్ లను వనపర్తి జిల్లా అసోసియేషన్ సభ్యులను రాష్ట్ర తైక్వాండో ప్రధాన కార్యదర్శి శ్రీహరి, రాష్ట్ర అధ్యక్షుడు ముతా శ్రీనివాసులు అభినందించారు.

# గవర్నర్ తమిళసైకి పాడె కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి..



అదనపు ఎస్‌పి షాకీర్ హుస్సేన్ కు వినపతిపత్రం అందిస్తున్న
బీజేపీ మహిళా మోర్చ నాయకురాలు

**వనపర్తి టౌన్,జనవరి 30 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడె కౌశిక్ రెడ్డి తమిళసై సౌందర్య రాజన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా మోర్చ తరుపున డిమాండ్ చేస్తున్నామని జిల్లా అదనపు ఎస్పీ షాకీర్‌హుస్సేన్ కు సోమవారం వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి జ్యోతి రమణ, అధ్యక్షురాలు వారణాసి కల్పన మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడే కౌశిక్ రెడ్డి గవర్నర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటని బిల్లుల ఆమోద ప్రక్రియ పై అవగాహన లేదని మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరించాలో తెలియని సంస్కరహీనుడని గవర్నర్ రాష్ట్ర ప్రథమ పౌరురాలు రాజ్యాంగ నేత, బీసీ మహిళ అయిన గవర్నర్ ను గౌరవించాల్సింది పోయి సంస్కారం లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. ఇంతవరకు ముఖ్యమంత్రి అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్సీ కవిత ఎందుకు స్పందించడంలదేని ప్రశ్నించారు. కవితను గతంలో ధర్మపురి అరవింద్ లిక్కర్ స్కాం విషయంలో విమర్శించినందుకు అతని ఇంటిపై దాడి చేయించారని మరి గవర్నర్ పై అంత అసభ్యంగా మాట్లాడినందుకు కౌశిక్ రెడ్డిని ఏం చేయాలని అతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రి కౌశిక్ రెడ్డి ని ఎమ్మెల్సీ పదవి నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి తొలగించాలని అంతేకాకుండా గవర్నర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని తన మాటలు వెనక్కి తీసుకోవాలని లేదంటే తెలంగాణ మహిళలే అతనికి పాడె కడతారని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని చూస్తున్నారని, వింటున్నారని రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి సరోజ, పట్టణ ప్రధాన కార్యదర్శి బండి పుష్ప, జ్యోతి, విమల, శిరీష, సరిత, జ్యోతి లు ఉన్నారు.

# టిఆర్ఎస్ భూ బకాసురులకు వరంగా ధరణి పోర్టల్ ..

**బిజెపి కార్యవర్గ సమావేశానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి**



మాట్లాడుతున్న బిజపి రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి



హాజరైన బిజెపి నాయకులు

**ధరూర్,జనవరి 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ టిఆర్ఎస్ భూ బకాసురులకు వరంగా మారింది. ధరణి వల్ల తమ భూములు తమపేరు మీద కాకుండా ఇతరుల పేర్లమీద పాస్‌బుక్కులు రావడం వల్ల చాలామంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ధరణి లోపాలను సరిదిద్ది పేద రైతులను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికలలో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానని మాయమాటలు చెప్పి 9 సంవత్సరాలు కావస్తున్నా ఎక్కడ పనులు అక్కడే అసంపూర్తిగా ఉన్నాయి. అలంపూర్ జోగులాంబలోని ప్రసాద్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 63 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికి పనులు పూర్తి చేయకుండా ఉన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తానని చెప్పి రెండేళ్లుగా వ్యవసాయానికి 8గంటలు కూడా నాణ్యమైన విద్యుత్‌ను అందించలేకపోతున్నారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఏ రోడ్డు చూసినా గుంతలమయంగా ఉంది. ఆపద సమయంలో గ్రామీణ ప్రాంతాలలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం పేద ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. ఉపాధ్యాయులు లేక మూతపడుతున్న ప్రభుత్వ పాఠశాలలు, సమయానికి అందని పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన బిల్లులు వంటి పలు సమస్యలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు పక్కదారి పట్టించి సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దం కృష్ణారెడ్డి, జిల్లా ఇంఛార్జి వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు డా. డికె స్నిగ్ధరెడ్డి, రవికుమార్ ఎక్బోటే, జలగరి అశోక్, గద్వాల అసెంబ్లీ ఇంఛార్జి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్లు రామాంజనేయులు, తిరుమల్‌రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ సంజీవ్ భరద్వాజ్, జిల్లా మాజీ అధ్యక్షులు ఎమ్మెస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఫుల్‌టైమర్ బుడ్డన్న తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే ఆలకు ఆశా వర్కర్ల వినతి పత్రం



**మూసపేట,జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోపని చేస్తున్న ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం అందజేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు.

## గొర్రెల కాపరులకు ఆర్థిక సహాయం అందజేత



**మూసపేట,జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మహ్మదాబాద్, హుసేన్‌పల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు నెల రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాకు గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. కలుషిత నీరుతాగి ఆదివారం 80గొర్రెలు మృతి చెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ నిర్మల కాశినాథ్ ఈ విషయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలకు తెలిపారు. స్పందించిన ఇరువురు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి గొల్ల హనుమన్న, ఎర్రమల్లయ్య, గొల్ల రాములు, మల్లయ్యకు సోమవారం ఆరు లక్షల రూపాయల చెక్కును నిర్మల కాశినాథ్ చేతుల మీదుగా కంపెనీ యాజమాన్యం అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఆల



**మూసపేట,జనవరి 30 ప్రభాతవార్త :** మూసపేట మండలం నందిపేట్ గ్రామానికి చెందిన శేఖర్ తండ్రి పెంటయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 9500ల చెక్కును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్దిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవిందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనం కోసం స్థల పరిశీలన



**మూసపేట,జనవరి 30 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని స్ఫూర్తితండా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం కోసం సోమవారం జడ్పీటిసి ఇంద్రయ్య సాగర్ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, మాజీ ఎంపిటిసి హనుమంతునాయక్, చక్రాపూర్ ఉపసర్పంచ్ యాదయ్యగౌడ్, కంద్యానాయక్, కర్వె బాలయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**మూసపేట,జనవరి 30 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండల కేంద్రంలో ఆదివారం బిజెవైఎం మండల అ ధ్యక్షుడు రాముపై బిఆర్ఎస్ కార్యకర్తల దాడికి నిరసనగా మూసపే ట మండల పరిధిలోని వేముల స్టేజ్ 44వ జా తీయ రహదారి బిజెవై ఎం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు విష్ణు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రవిందర్‌గౌడ్, కొమిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ రఘుపతి, శేఖర్‌రెడ్డి, మండ్ల కురుమూర్తి, జిఎస్ ప్రవీణ్‌చారి, హరీష్, చెన్నయ్య, గోవింద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రోహిత్ తదితరులు ఉన్నారు.

## వలీమా వేడుకలకు హాజరైన మున్సిపల్ చైర్మన్

**గద్వాల టౌన్,జనవరి 30 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వలీమా వేడుక ల్లో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వ దించి దంపతులకు శు భాకాంక్షలు తెలియజేశారు. కౌన్సిలర్లు టి. శ్రీను, శ్రీమన్నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్, వీరేష్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం..

మొదటిపేజీ తరువాయి భాగం...

పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..**

మండలం చౌదర్‌పల్లిలో సోమవారం ఎమ్మెల్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందిని ఎమ్మెల్యే అడిగి అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు.అనంతరం అక్కడున్న వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.ఈకార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. పేదలకు ఈ పథకం వరం లాంటిదన్నారు. 18 ఏళ్ళు నిండిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్ యాదవ్,సర్పంచ్‌లు యుగేందర్‌రెడ్డి,జంగం విశ్వనాథ్,సక్కరి అంజనేయులు,మూడా కార్యవర్గ సభ్యుడు కరణంరాజు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ నరేందం రెడ్డి,మాజీ యంపీ టీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి,శంకర్, కొండ భాస్కర్‌రెడ్డి,ఉప్పరి సత్యం,రంగయ్యగౌడ్, వెంకటేశ్,యూత్ నాయకులు మెడికల్‌షాపు రాము,యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి,సయ్యద్ జకి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ టాస్క్ పర్వతారోహణ శిక్షణకు జిల్లా నుండి 57 మంది విద్యార్థులు ఎంపిక

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** ఈనెల 30, 31వ తేదీన బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల బాలుర విద్యార్థులకు ఎవరెస్ట్ టాస్క్ పర్వతారోహణ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం భువనగిరి జిల్లా వేదికగా నిర్వహిస్తున్నట్లు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనిల్‌ప్రకాష్ తెలిపారు. సోమవారం భువనగిరి జిల్లా వేదికగా రాక్ బిల్డింగ్ స్కూల్ పర్యవేక్షణలో వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల బాలుర విద్యార్థులకు ఎవరెస్ట్ టాస్క్ పర్వతారోహణ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణకు వనపర్తి జిల్లా నుండి 57మంది విద్యార్థులు నాగర్‌కర్నూల్ జిల్లా నుండి 54 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన తరగతుల వసతిగృహాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కల్పించి, ఎవరెస్ట్ టాస్క్ పూర్తి చేసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈనెల 30, 31వ తేదీలలో రెండు రోజుల శిక్షణ పూర్తి చేసి ఇందులో నైపుణ్యం పొంది ఎవరెస్ట్ టాస్క్ విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. వసతి గృహాల విద్యార్థులను వివిధ రంగాలలో తీర్చిదిద్దేందుకు ఎవరెస్ట్ టాస్క్‌తో పాటు సాహస క్రీడల్లో అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో సామర్థ్యం ఆధారంగా శిక్షణలో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన విద్యార్థులకు భారత సైన్యం పర్యవేక్షణలో మంచు పర్వతారోహణ పై శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎవరెస్ట్ టాస్క్ కు ఎంపిక అవుతారని బీసీ సంక్షేమ శాఖ అధికారి సూచించారు. ఈ శిక్షణను బీసీ సంక్షేమ వసతి గృహాల బాలురు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** ఈ నెల 28,29 తేదీల్లో మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో (కరాటే) పోటీల్లో పాల్గొని 9 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారని కరాటే మాస్టర్ ధనలక్ష్మి సోమవారం తెలిపారు. మండల కేంద్రం, వట్టెం గ్రామాలకు చెందిన వైష్ణవి, సంధ్యలు గోల్డ్ మెడల్స్ సాధించగా, రిత్విక్ సిల్వర్ మెడల్, జయశ్రీ, స్రవంతి, రితిక, సంధ్య, రామ్‌చరణ్, వినోత్‌లు బ్రాంచ్ మెడల్స్ సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను తెలంగాణ స్టేట్ తైక్వాండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సెక్రెటరీశ్రీహరి, జిల్లాకార్యదర్శి శేఖర్, సీనియర్ కోచ్ శ్రీనివాసు శెట్టిలు అభినందించారు.

## సాగులో ఆధునిక సాంకేతికతను వినియోగించాలి

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :** వ్యవసాయ పంటల సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కెవికె కో ఆర్డినేటర్ డా.టి. ప్రభాకర్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం కెవికె, జాతీయ పత్తి పరిశోధన సంస్థ, నాగపూర్ శాస్త్రవేత్తల బృందం సంయుక్తంగా చేపట్టిన గిరిజన ఉప పథకం కింద రైతులకు ఉచితంగా టార్పాలిన్లను అందజేసి మాట్లాడారు. 2022,23 ఏడాదిలో భారతీయ పత్తిపరిశోధన సంస్థ, నాగపూర్ వారి గిరిజన ఉప పథకం ద్వారా టార్పాలిన్లతో పాటు స్పేయర్స్, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఆదివాసి, లంబాడీ గిరిజన రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ ద్వారా అధిక దిగుబడి సాధించి రైతులు లాభాలు ఆర్జించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. చిన్నబాబు నాయక్, కెవికె శాస్త్రవేత్తలు బి. రాజశేఖర్, ఆదిశంకర్, ఉత్తమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్సీని సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

**వీపనగండ్ల, జనవరి 30 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎంఆర్సీ నందు మన ఊరు మన బడి కి సంబందించి పలు పనులను స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఇంకా పెండింగ్ లో ఉన్న మిగతా పనులను సాయంత్రం వరకు పూర్తి చేయాలని పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ రామచంద్రయ్య ను అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరమ్మకుసూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ డి.వెంకటేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**శ్రీరంగాపురం, జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కన్యాకుమారీ నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆనంద ఉత్సవాలతో శ్రీరంగనాథ స్వామికి మొక్కులు చెల్లించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో కంబలాపురం ఎంపీటీసీ ఎల్లస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాముడు, కుమ్మరి గోవింద్, ఆశన్న, రాధాకృష్ణ, పురుషోత్తం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే బీరం

**వీపనగండ్ల, జనవరి 30 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రజాక్ తండ్రి ఎండి.మహబూబ్ సాబ్ 10 క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం ఆయన దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్యం, ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ

**పెబ్బేరు, జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామ రైతులకు సోమవారం బీసీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఉదయ్ కుమార్ (ఐఎఫ్‌డీసీ-ఎస్ఎఫ్ఐ) ఇక్రిషాట్ వారి ఆధ్వర్యంలో కూరగాయల విత్తనాలు పంపిణీ చేసినట్లు సర్పంచ్ అరుణామధు తెలిపారు. ఇంటి పెరటి కూరగాయల విత్తనాల గురించి అవగాహన కల్పించి ఆసక్తి గల రైతులకు ఇంటి పెరటి కూరగాయ విత్తనాలు, క్యాలెండర్ లు 30మంది రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ మధు, ఎంపీటీసీ లావణ్య మొగులన్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ధర్మారెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రాజీవ్‌గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గద్వాల టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా డివైఎఫ్ఓ రమేష్‌బాబు పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. రాజీవ్‌గాంధి స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి రోజు గాంధీ వర్ధంతి సందర్భంగా క్రీడాకారులు ముఖ్య అతిథులు గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమల్, గద్వాల మండల అధ్యక్షులు రఘునాయుడు, మద్దెల బండ వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇలియాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, శివరాజ్, కౌసర్‌బేగ్, అలెగ్జాండర్, జాంగీర్, శివ, మోయిన్, రంజిత్, వీరేష్, మాలిక్ ఖైస్ సోఫి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సతీమణి, సిఎస్ శాంతకుమారిలను కలిసిన దేవస్థానం చైర్మన్, ఈఓ

**అలంపూర్, జనవరి 30 ప్రభాతవార్త:** జోగులాంబ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో సోమవారం దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ పురందర్‌కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు ఆనంద్ శర్మ హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కెసిఆర్ సతీమణి శోభమ్మను కలిసి ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా టిసిఎస్ శాంతకుమారిని కలిసి ప్రసాదం అందజేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

## త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకోవాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త:** దేశం కోసంప్రాణాలర్పించిన త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సోమవారం అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో ఐడిఓసి అధికారులందరితో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సీఈఓ జ్యోతి, ఆర్‌డిఓ అనిల్‌కుమార్, డిఆర్‌డిఓ యాదయ్య, జిల్లా అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం

**అలంపూర్, జనవరి 30 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో పల్లె దవాఖానాను, మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో రూ. 16 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను, వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్‌లో 16 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాలను ఎమ్మెల్యే అబ్రహాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె దవాఖాన రూపంలో ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వ వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజాతీయస్థాయి గుర్తింపు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో పిహెచ్‌సి స్థాయి నుంచి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలుఅందించేందుకు ప్రభుత్వంకృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డైరెక్టర్లు, బిఆర్ఎస్‌పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోజర్ల ఉద్యాన వన కళాశాల విద్యార్థుల పరిశోధనలు ప్రపంచానికే ఆదర్శం కావాలి

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి, జనవరి30 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని మోజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థుల పరిశోధనలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని మోజర్ల కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన కళాశాలలో నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహం, అదనపు గదులను మంత్రి నిరంజన్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ నీరజ ప్రభాకర్, ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా కళాశాలకు వచ్చిన మంత్రికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి పంటను భారత దేశంలో సాగు చేస్తున్నామని తెలంగాణ భూములు ఏడాది పొడవున సాగుకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని మట్టినే నమ్ముకున్న వారిని భూమాత ఎన్నడు మోసం చేయదని ఆయన అన్నారు. తెలంగాణ లో 1కోటి39లక్షల ఎకరాల్లో వ్యవసాయం సాగు అవుతుందని ఉద్యానవన పంటలను ఎకరాకు 10 నుండి 12 టన్నుల ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ పంటలతో పోలిస్తే



ఉద్యానవన పంటల ఉత్పాదక చాలా ఎక్కువగానే ఉంటుందని ఒకవంతు ఆహార పంటలు, రెండు వంతుల ఉద్యానవన పంటలు సాగు చేసేలా రైతులు ప్రణాళికలు రూపొందించుకోవాలని మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులు మొగ్గుచూపాలని ఉద్యానవన విద్యార్థులు సొంతంగా ఉద్యాన పంటలను సాగు చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అప్పుడే రైతుల్లో మరింత చైతన్యం వికసిస్తుందని ఇతర దేశాల్లో ఏడాదంతా పంటలు పండే అనువైన వాతావరణం లేకపోయిన యూరోపియన్ దేశాలు వ్యవసాయన్ని లాభసాటిగా చేస్తున్నాయని విభిన్న ఆలోచనలతో వ్యవసాయాన్ని రైతులు లాభసాటిగా మలుచుకోవాలని అన్నారు. అందరు కూడా నాణ్యమైన ఆహారం కావాలని కోరుకుంటున్నారే తప్పా కేవలం రైతు ఒక్కడు మాత్రమే కష్టపడుతున్నాడని ఉద్యాన పంటల సాగును పెంచి ప్రతి ఒక్కరికి పండ్లు కూరగాయలు అందుబాటులోకి తెచ్చి మాంసం వినియోగాన్ని తగ్గించేలా విద్యార్థులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, సర్పంచ్ సునిత తిరుపతయ్య యాదవ్, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకై సమాజంలో చైతన్యం కల్పిస్తాం



గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాతవార్త:** కుష్టువ్యాధి నిర్మూలనకై తమవంతుగా సమాజంలో చైతన్యం కల్పిస్తామని కుష్టు వ్యాధిగ్రస్తులు కూడా మనలో ఒకరని చికిత్స ద్వారా భారతదేశ కుష్టువ్యాధి రహిత దేశంగా తయారు చేసేందుకు తమవంతు కృషి చేస్తామని గాంధీజీ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలలో వైద్య సిబ్బంది, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా జాతిపిత గాంధీజి 75వ వర్ధంతి సందర్భంగా ఇటిక్యాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోని 9ఉప కేంద్రాలలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నిర్మూలనకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞలో నా కుటుంబం లేదా ఇరుగుపొరుగు వారిలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు స్పర్శ లేనట్లయితే లేదా కుష్టు వారి కారణంగా కనిపించే అంగవైకల్యం ఏర్పడిన వారిపట్ల శ్రద్ధ వహిస్తానని వారి నివాసానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పూర్తి చికిత్స తీసుకునేలా వారికి అవగాహన కల్పిస్తామని వారి పట్ల ఎవరు కూడా వివక్ష చూపరాదని వారు సమాజంలో అందరిలాగా మనలో ఒకరని మహాత్మాగాంధి కలలగన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తామని 9 ఆరోగ్య ఉప కేంద్రాలో ప్రజలు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



ఇంటిగ్రేటెడ్ మార్కెట పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**పెబ్బేరు, జనవరి 30 ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాలతో మొదటగా 2వ వార్డులో నిర్వహిస్తున్న కంటి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి కంటి పరీక్ష చేసుకున్న వారి నమోదు వివరాలు పరిశీలించారు. అనంతరం 2వ వార్డు ప్రజలతో కంటి పరీక్షలు ప్రతి ఒక్కరు చేయించుకోవాలని ఇంటింటికి తిరిగి వారికి కంటి పరీక్ష చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పట్టణ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠ ధామం పనులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయంలో 2నిమిషాలు మౌనం పాటించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాన్‌కృపాకర్, మున్సిపల్ కౌన్సిలర్ పార్వతి మహేందర్, మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, చిన్న ఎలారెడ్డి, గోపిబాబు, పట్టణ నాయకులు వెంకటరాములు, సత్య నారాయణ, మేనేజర్ గణేష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మెప్మా అధికారి రాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాడును మండలంగా ప్రకటించాలంటూ కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న జెఎసి నేతలు

**కోయిల్‌కొండ, జనవరి 30 ప్రభాతవార్త:** కోయిల్‌కొండ మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నేతలు జెఎసి కన్వీనర్ ఎం.రాము నాయక్, కో కన్వీనర్ వెంకటరామిరెడ్డిలు వీరి ఆధ్వర్యంలో గార్లపాడు గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు జిల్లా కేంద్రానికి పాదయాత్రగా బయలుదేరి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వినతి పత్రం సమర్పించారు. కోయిల్‌కొండ మండలంలోని సగం గ్రామాలను కలిపి గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. గార్లపాడు గ్రామం మండలంగా పొందేందుకు అన్ని అర్హతలు కలిగి ఉందన్నారు. గార్లపాడు గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల కొరకు స్థలం ఇవ్వడానికి దాతలు ముందుకు రావడం జరిగిందన్నారు. గార్లపాడు చుట్టుపక్కల గ్రామ ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరుగుతుందన్నారు. కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తానని కలెక్టర్ చెప్పడం జరిగిందని జెఎసి నేతలు తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చేరుకుని మండల తహసిల్దార్ ప్రేమ్‌రాజ్‌కు గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నేతలు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల సాధన సమితి నేతలు వెంకటేష్, రాజు, ఆంజనేయులు, లక్ష్మి, సావిత్రి, పతంగి రమేష్, లక్ష్మినారాయణ, ఊదరి రవి, అబ్దుల్లా, ఖాజా కత్తర్లు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వికలాంగులకు 5% కేటాయించాలి

**వనపర్తి టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాస్ హక్కుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రభు స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రుణాలు వివాహ ప్రోత్సాహకం పరికరాలు వెంటనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో 5% కేటాయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్వయం ఉపాధి కోసం నిరుద్యోగ వికలాంగులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోని రెండు సంవత్సరాలు గడుస్తుంది కానీ ఇప్పటివరకు జిల్లాలో ఒక్కరికి కూడా రుణాలు మంజూరు చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వివాహ ప్రోత్సాహం కోసం దరఖాస్తు చేసుకోని సంవత్సరాలు గడుస్తున్న చెల్లించడంలేదని ఆయన విమర్శించారు. పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సొంత ఇల్లులు లేని వికలాంగులకు ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం వికలాంగులకు 5% కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఎక్కడ కూడా అమలు కావడంల ఏదని తక్షణమే వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే విధంగాచర్యలు తీసుకోవాలని కోరారు. ధరలు పురుగుదలకు అనుకూలంగా వికలాంగులకు 10రూ.వేల పెన్షన్ పెంచాలని కోరారు. ప్రతినెల మొదటి వారంలోనే ఆసరా పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయపరిమితి విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయాలని గత నాలుగు నెలల నుండి రద్దు చేసిన ఆసరా పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి, జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా నాయకులు రామాంజనేయులు, కృష్ణయ్య, వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి



**వనపర్తి ప్రతినిధి, జనవరి30 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పలు జిల్లాలోని ప్రాంతాల నుండి 12మంది ఫిర్యాదుల వచ్చాయని ఫిర్యాదుదారులతో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ స్వయంగా మాట్లాడి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల నుండి 07 భూ ఫిర్యాదులు, 02 భార్యభర్తల ఫిర్యాదులు, 3 పరస్పర ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## నవోదయ 6వ తరగతి ప్రవేశ దరఖాస్తుకు గడువు పొడిగింపు

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :** జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశం కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు ఫిబ్రవరి 8 వరకు పొడిగించినట్లు వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ భాస్కర్‌కుమార్ సోమవారం తెలిపారు. సాంకేతిక సమస్యలతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నవోదయ విద్యాలయ సమితి గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఇసుక టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్థులు

**అడ్డాకుల, జనవరి 30 ప్రభాతవార్త:** అడ్డకుల మండలం వర్నె, ఊకచెట్టు వాగు నుండి బ్రిడ్జి నిర్మాణం పేరిట తీసిన ఇసుకను డబుల్ బెడ్ రూమ్‌లకు తరలిస్తున్న నేపథ్యంలో వర్నె గ్రామస్తులు సోమవారం అడ్డుకున్నారు. ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అనుమతులు రద్దు చేయినట్లయితే గ్రామస్తులు వాగులోనే ధర్నా కార్యక్రమం చేపడతామని గ్రామస్తులు వెల్లడించారు.

## ఇసుక అనుమతులు రద్దు చేయాలి

**అడ్డాకుల, జనవరి 30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం వర్నె గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం పేరిట ఇసుకను త్రవ్వి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి తరలిస్తున్నారు. ఊక చెట్టు వాగులో ఇసుక తీయడం వల్ల వ్యవసాయ పొలాలకు బోర్లు ఎండపోయి భూగర్భ జలాలకు నీరు అందక పంట చేలు ఎండిపోతాయని గ్రామస్తులు ఇసుక టిప్పర్లను అడ్డుకుంటున్న పోలీస్ కాపలతో ఇసుక టిప్పర్లను తరలిస్తున్నారని బీఎస్పీ దేవరకద్ర ఇన్చార్జి బసిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. టిప్పర్లను అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని గ్రామస్థులను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పేరిట గతంలో ఇసుకను తవ్వి మహబూబ్‌నగర్, జడ్చర్ల పట్టణాలకు ఇసుకను ప్రజా ప్రతినిధులు అమ్ముకున్నారు. ఇప్పుడు మళ్లీ కొత్త అవతారం ఎత్తి ఇసుకను తవ్వుతున్నారని గ్రామస్థులకు, రైతులకు బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## బిసిలకు ప్లాట్లు కేటాయించాలని వినతి

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో 2003 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 8 ఎకరాల భూమిని బిసిలకు ప్లాట్ల పంపిణీ కోసం రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఇప్పటివరకు బిసిలకు ప్లాట్లు హద్దులు చేసి పంచలేదని సోమవారం గ్రామానికి చెందిన వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు తహసిల్దార్ సుబ్రహ్మణ్యంను వినతి పత్రం సమర్పించారు. అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం సొంత గ్రామం కావడం అయినా 20 ఏళ్లపాటు గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి నిరుపయోగంగా మారిపోయిందని గ్రామంలోని బిసిలందరికి ప్లాట్లను పంపిణీ చేయాలని అలాగే హద్దులు చూపించాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వేణుగోపాల్ నాయుడు, రాంభూపాల్, జమ్మన్న, శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎఎన్ఎంకు ఘన సన్మానం

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామ ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఎఎన్ఎం నర్మద భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎఎన్ఎంగా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా వైద్యాధికారి డా. శశికళ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా సోమవారం కొండేరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉత్తమ ఎఎన్ఎంగా ఎంపికైన నర్మదను గ్రామసర్పంచ్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌వలి, ఆశా కార్యకర్తలు, ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌వలి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్నారని అలాగే మహిళలకు వైద్యారోగ్యశాఖఆధ్వర్యంలో ఎనలేని సేవలు అందిస్తున్నారని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు గ్రామంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతున్నాయని వారు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకొండ దివ్యక్షేత్రంలో రాములవారి నూతన దేవాలయం

**కోయిల్‌కొండ, జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని శ్రీరామకొండ దివ్యక్షేత్రంలో శ్రీరాముల వారి నూతన దేవాలయాన్ని నిర్మించడానికి పనులు ప్రారంభించే ప్రదేశాన్ని ఎమ్మెల్యే సోదరుడు, నారాయణపేట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం ఆయన మండల నేతలతో కలిసి శ్రీరామకొండ దివ్యక్షేత్రంపైకి వెళ్లి దేవాలయం నిర్మించేందుకు కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామకొండ దేవాలయాన్ని మహా అద్భుతంగా నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మోదీపూర్ సర్పంచ్ బి. రవి, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుంగ్ ఫూ కరాటే నేర్పించాలి

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాతవార్త :** కుంగ్ ఫూ కరాటే ఆరోగ్యానికి ఎంతో అవసరమని అలాగే మహిళల ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై గోకారి అన్నారు. ఆదివారం ఇటిక్యాల మండలం ఎర్రవల్లి గ్రామ పంచాయతీ క్రీడా ప్రాంగణంలో టైగర్స్ కుంగ్ ఫూ అకామి శిక్షకులు మాస్టర్ విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెల్ట్‌గ్రేడింగ్ టెస్టులో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని ప్రతి ఒక్కరు తమ పిల్లలకు కరాటే యుద్ధ విద్యలు నేర్పించాలని తెలిపారు. సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అమానవీయ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆడపిల్లలకు, పెబ్బేరు మండలం శాఖాపూర్ వై ప్రగతి విద్యాలయం విద్యార్థినీ, విద్యార్థులు, కంచిరావుపల్లి తదితర బ్రాంచ్‌లో నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్‌లోని కటాస్, స్పారింగ్, జిమ్నాస్టిక్, జుడో, కుంగ్ ఫూ ఫిట్స్, వెపన్ కటాస్ విన్యాసాలు ప్రదర్శించారు. టైగర్స్ కుంగ్ ఫూ ఫౌండర్ మాస్టర్ బి. విజయ్‌కుమార్ బెల్టులు ప్రధానంచేయగా ఎస్సై గోకారి విద్యార్థులకు సర్టిఫికెట్లు, ఐడెంటిటి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం కరస్పాం డెంట్‌భీంసాగర్, ప్రిన్సిపాల్ రిజోజి, సరస్వతి స్కూల్ కరస్పాం డెంట్ గోవర్ధన్‌రెడ్డి, పరిపూర్ణాచారి, రవి, భీమేశ్వర్‌రెడ్డి, ఎల్లయ్య, నరసింహులు, కుంగ్ ఫూకరాటే విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివస్వాముల పడిపూజ

**లింగాల, జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గురుస్వామి కోనేట వెంకటస్వామి దంపతుల ఇంటి ఆవరణలో శివస్వాముల మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. మహాపడిపూజలో శివస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి గణపతిపూజ అనంతరం స్వామి వారికి కుంకుమార్చన, అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది నైవేద్యం సమర్పించి భక్తి కీర్తనలతో శివస్వాములు భజన కార్యక్రమాలు చేపట్టారు. పూజా కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమంలో వివిధ గ్రామాల శివస్వాములు, మహిళలు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఉచితంగా సిలిండర్ అందజేత

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ మంటలు వ్యాపించి గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితురాలు జుర్రు రేణుకకు సోమవారం ఎస్ఎల్ఆర్ గ్యాస్ ఏజెన్సీ వారు ఉచితంగా గ్యాస్ సిలిండర్, పొయ్యి రూ. 2 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యం అందజేసినట్లు గ్రామ సర్పంచ్ ఎద్దుల కళ్యాణి రాజేందర్‌రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నివిధాలా అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు. ఆయన వెంట మధుగని, శివ, శేఖర్ తదితరులు ఉన్నారు.